
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
గురువారం 03 ఏప్రిల్ 2025 : పేజీలు 8

బిజెపి జిల్లా అధ్యక్షులుగా

# జంగిటి వెంకటసుబ్బారెడ్డి ప్రమాణ స్వీకారం



వార్త 5పేజీలో

15 శాతం వృద్ధిరేటే లక్ష్యంగా నివేదిక

2025-26 ఆర్థిక ఏడాది నుంచి ప్రణాళిక అమలుకు శ్రీకారం

గత ఏడాదికంటే రూ.12వందల కోట్ల ఆదాయం పెరుగుదలకు యత్నం

కలెక్టర్ ముందస్తు ప్రణాళికపై సీఎం అభినందనలు

జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ

పరిశ్రమలు, హార్టికల్చర్, టూరిజంపై దృష్టి పెట్టాలని సూచన

ఉత్సాహంగా తనదైన శైలిలో దూసుకుపోతున్న కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

జిల్లా సమగ్రాభివృద్ధిపై..

# చెరుకూరి చొరవ

## తనదైన శైలిలో దూసుకుపోతున్న కలెక్టర్

కడప బ్యూరో - మేజర్ న్యూస్



కడప జిల్లాను సమగ్రాభివృద్ధి చేసేందుకు కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. జిల్లా అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలను ప్రస్తావిస్తూ ప్రాధాన్యత క్రమం, వాటికి అవసరమైన నిధులు కోరుతూ నివేదిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి లక్ష్యాలను, నిర్దేశించుకుని వృద్ధి రేటును ఏ విధంగా సాధిస్తారో అందులో వివరించారు. ప్రతియేటా 15 శాతం వృద్ధిరేటే లక్ష్యమని తెలిపారు. వ్యవసాయం, హార్టికల్సర్, పరిశ్రమలు ఇలా అన్ని రంగాల్లో ఏటా 15శాతం వృద్ధి రేటుతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రూ.12 వందల కోట్ల గ్రోత్ సాధించాలని నిర్ణయించుకున్నట్లు ఇటీవల జరిగిన కలెక్టర్ల సదస్సులో సమగ్ర నివేదికను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు సమర్పించారు. దీంతో కలెక్టర్ అందజేసిన నివేదికపై రాష్ట్ర ప్రభ్వుతం ఫోకస్ పెట్టింది. కలెక్టర్ కోరిన విధంగా జిల్లాకు అత్యవసర నిధులు అందజేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. 2025-26 ఆర్థిక సంవత్సరం ప్రారంభం కావటం కలెక్టర్ తన ప్రణాళికను అమలు చేసి మెరుగైన ఫలితాలు సాధించాలన్న లక్ష్యంతో దూసుకుపోతున్నారు. జిల్లా అధికార యంత్రాంగానికి ఇప్పటికే నిర్ధిష్టమైన ఆదేశాలు, సూచనలు చేసినట్లు తెలుస్తోంది.

మిగతా 2పేజీలో

నీరు తాగేందుకు వెళ్లి బావిలో పడి

## గొర్రెల కాపరి మృతి



వార్త 2పేజీలో

# సంపదను సృష్టించడం నాయకుడి లక్షణం..!

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్

కానపల్లె గ్రామ సచివాలయ నూతన భవన సముదాయాన్ని ప్రారంభించిన మంత్రి, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :

సంపదను సృష్టించడం నాయకుడి ప్రధాన లక్ష్యం అని, ఉన్నవూరు, సొంత ప్రాంతాన్ని చక్క బెడితే.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసినట్లే అని.. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ అభివర్ణించారు. బుధవారం ప్రొద్దుటూరు మండలం కానపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవన సముదాయ ప్రారంభోత్సవానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా గ్రామ సచివాలయ భవనానికి జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ప్రారంభోత్సవం చేయగా, భారత్ నిర్మాణ్ సేవా కేంద్రం, గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డితో కలిసి మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం రైతు సేవాకేంద్రాన్ని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. పల్లెసీమల ప్రగతికి గ్రామ సచివాలయాలే ఆయువు పట్టు అని తెలుపుతూ.. సంపదను సృష్టించడం నాయకుడి ప్రధాన లక్ష్యం అన్నారు. అదే నిజాన్ని నమ్మిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ.. ప్రపంచంలో 11వ స్థానంలో ఉన్న దేశ ఆర్థిక స్థితిని ప్రస్తుతం 4వ స్థానంలోకి తీసుకురావడం జరిగిందన్నారు. అదే బాటలో నడుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 విధానం ద్వారా.. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం.. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పారిశ్రామికవేత్తల సమన్వయ సహకారంతో ముందుకు సాగుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ

వార్త 2పేజీలో

# గిన్నిసు బుక్‌లో.. మెప్మాకు చోటు

ఏకంగా మూడు రికార్డులు

కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి చేతులు మీదుగా అందుకున్న అధికారులు



కడప ప్రతినిధి - మేజర్ న్యూస్


జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి చేతుల మీదుగా విజయవాడ నుంచి వచ్చిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ మరియు వరల్డ్ రికార్డు యూనియన్ వారు వైయస్సార్ కడప జిల్లాకుఅందచేసిన 3 రకాల ప్రపంచ రికార్డులను కలెక్టర్ ఛాంబర్ లో బుధవారం మెప్మా పీడీ కిరణ్ కుమార్, సిబ్బందితో కలిసి అందుకోవడం జరిగింది. జిల్లాలో స్వయం సహాయక సంఘ సభ్యులు ఉత్పతులతో సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా సంస్థలు తమ వ్యాపారాలను వృద్ధి చేసుకోవడానికి, మార్కెట్ లో వృద్ధి చెందడానికి సమగ్ర డిజిటల్ ప్లాట్ ఫారమ్‌ను మిగతా 2పేజీలో

# నీరు తాగేందుకు వెళ్లి బావిలో పడి గొర్రెల కాపరి మృతి- హృదయ రాజుగా గుర్తింపు



బద్వేల్ రూరల్, మేజర్ న్యూస్ : కడప జిల్లా బద్వేల్ మండలం లోని కోన సముద్రం గ్రామంలో సమీపంలోని కుంట బావిలో నీరు తాగేందుకు దిగుతుండగా జారిపడి గొర్రెల కాపరి చనిపోయిన సంఘటన చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళితే బ్రహ్మంగారిమఠం మండలానికి చెందిన నాగిపోగు హృదయ రాజు గొర్రెలు కాపదలకు వచ్చి గొర్రెలను కాపాలా కాస్తుండగా ఎండ తీవ్రత కావడంతో తెచ్చుకున్న మంచినీరు అయిపోవడంతో మీరు తాగిగేందుకుబద్వేల్ మండలంలోని కోన సముద్రం గ్రామంలో సమీపంలోని ఉన్న దిగుడుబావిలోవి వెళ్లి నీరు తాగుతుండ గా ఉన్నట్లుండి జారీ బావిలో పడిపోవడంతో అతనికి ఈత రాకపోవడం ఏమో తెలియదు గానీ బావిలో పడి చనిపోయినట్లు గుర్తించారు విషయం తెలుసుకున్న ఆ ప్రాంత ప్రజలు భావి వద్దకు చేరుకొని మృతిని బయటికి తీసి చూసేసరికి అప్పటికే ఆయన మరణించి ఉండడంతో పోలీసులకు సమాచారం ఇచ్చినట్టు విశ్వనీయ సమాచారం మృతి పట్ల. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సంపదను సృష్టించడం నాయకుడి లక్షణం..!



సహకారంతో.. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజల ఇంటి ముంగిటే గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ద్వారా అన్ని రకాల విస్తృతమైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. కేంద్ర ఆర్థిక సంఘం సహకారంతో వైద్య రంగంలో రాష్ట్ర ప్రభుత్వం వినూత్నమైన మార్పులను తీసుకొచ్చిందన్నారు. సేవలను మరింత విస్తృతం చేస్తూ.. ప్రజలకు ఆరోగ్య భద్రతను కల్పిస్తోందన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పరంగా తన వంతు సహకారాన్ని అందించడంలో ఎప్పుడూ ముందుంటామన్నారు. చడంలో రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైన, సంపన్నమైన పట్టణంగా ప్రొద్దుటూరు అభివృద్ధి చెందుతోందన్నారు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సచివాలయాలు రాష్ట్రాభివృద్ధికి ప్రమాణికాలుగా నిలిచాయన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రం, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ద్వారా ఒకే ప్రాంగణంలో గ్రామీణ ప్రజలకు అన్ని రకాల సేవలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలోనే అత్యంత అధునాతన వసతులతో.. ఒకే ప్రాంగణంలో గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రం, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల భవనాలను ప్రభుత్వ నిధులతో నిర్మించి, ప్రస్తుతం ప్రారంభానికి నోచుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రజల వద్దకే పాలనను తీసుకువచ్చే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తున్న గ్రామ సచివాలయ భవనాలు ప్రభుత్వ ప్రజా సేవలకు ప్రమాణికాలుగా సచివాలయ భవనాలు నిలిచాయని చెప్పుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు. స్వర్ణాంధ్ర ఏ2047 లో భాగంగా పబ్లిక్, ప్రజలు, దాతలు పార్టనర్‌షిప్ తో అట్టడుగునున్న 20 శాతం పేదలను, అత్యున్నతంగా వున్న 10 శాతం సంపన్నుల ద్వారా అభివృద్ధి చేయడం పి4 కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం "జీరో పావర్టీ పి4 పాలసీ" అమలుకు కృషి చేస్తోందన్నారు. వెనుకబడిన కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు ఈ పి4 పాలసీ ఎంతో ఉపయుక్తం ఆవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సమాజానికి ఎంతో కొంత మేలు చేయాలనే భావనతో, ఏదో విధంగా సహాయ సహకారాలు అందించి పేద కుటుంబాలను అభివృద్ధి వైపు నడిపించాలని కోరారు. ఎమ్మెల్యేలు ఆదినారాయణ రెడ్డి, వరదరాజుల రెడ్డిలు మాట్లాడుతూ... సమాజంలోని వివిధ వర్గాలు, మేధావులు, నిపుణులు, ప్రజలు తమ సహకారాలు అందించి ప్రొద్దుటూరు నియోజకవర్గాన్ని పేదరహితం చేయాలని కోరారు. పేదరిక స్థాయిని తగ్గిస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి మన పరిధిలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ సమాజ శ్రేయస్సుకు దోహదపడాలన్నారు. గ్రామాల్లో అసమానతలు తగ్గించి వనరులను సద్వినియోగం చేసుకొని పేదరికాన్ని నిర్మూలించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచులు సంఘం అధ్యక్షులు, కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొండ్రెడ్డి శివచంద్రారెడ్డి, తెదేపా నాయకులు ముక్తీయర్, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, ప్రొద్దుటూరు డిఎస్పీ భావన, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, స్థానిక తహసీల్దార్ గంగయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్రాభివృద్ధిలో కలెక్టర్.. చెరుకూరి చొరవ

కడప బ్యూరో – మేజర్‌న్యూస్ :

జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరు జిల్లాపై తనదైన ముద్ర వేస్తున్నారు. దీర్ఘకాలిక ప్రజాసమస్యలపై దృష్టిసారించి వాటికి శాశ్విత పరిష్కార దిశగా అడుగులేస్తూనే జిల్లా సమగ్రాభివృద్దే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి కలెక్టర్ల సదస్సులో ఆయన జిల్లా అభివృద్ధిపై సిద్దం చేసిన నివేదికను ఆవిష్కరించి సీఎం చంద్రబాబు అభినందనలు పొందారు. దీనికి సీఎం నుంచి అమోదం లభించింది. అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా పని చేయాలని సీఎం సూచించారు. సీఎం అభినందనలతో కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి దూకుడు పెంచారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు దీర్ఘకాలికంగా నలుగుతున్న రెవెన్యూ సమస్యలపై సీరియస్‌గా దృష్టిసారించారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై కొరడా ఝులిపిస్తున్నారు. వారికి అండగా నిలుస్తున్న అధికారులపైకూడా వేటు తప్పటం లేదు. ఇటీవల కలెక్టర్ ప్రభుత్వానికి అందజేసిన నివేదికను పరిశీలిస్తే జిల్లా అభివృద్ధిపట్ల ఆయనకున్న నిబంధత ఏపాటిదో అర్థమవుతుంది. ప్రధానంగా సీఎం పర్యటన సందర్భంగా మైదుకూరులో ఇచ్చిన హామీలు అమలు ప్రాధాన్యతను వివరిస్త అందుకు రూ.211.65 కోట్లు అవసరమని ప్రతిపాదించారు. దీనికి సీఎం సంతోషం వ్యక్తం చేస్తూ వెంటనే నిధుల విడుదలకు అంగీకరించినట్లు తెలుస్తోంది. తాగునీటి సరఫరా పథకం, మౌలిక వసతులకు చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. పులివెందులలో రూ.65 కోట్లతో తాగు నీటి సరఫరా పనులు చేపట్టగా, రూ.30.77 కోట్ల విలువైన 78 శాతం పనులు పూర్తి చేసినట్లు వివరించారు. మిగిలిన పనులు నిధుల కొరతతో ఆగిపోయినట్లు సీఎం దృష్టికి తెచ్చారు. పెండింగ్ పనుల పూర్తికి నిధుల ఆవశ్యకతను ప్రస్తావించారు. ఏపీఆర్ఆర్డీపీ కింద గత ప్రభుత్వంలో 225 గాను 71 పనులు కింద 160.35 కిలోమీటర్ల రహదారి నిర్మాణం పూర్తి చేశారని, రూ.69.93 కోట్ల బిల్లులు విడుదలయ్యాయని, పనులు పూర్తికి రూ.161.74 కోట్లు అవసరమని కోరారు. పులివెందుల నియోజక వర్గంలోని మల్లెల గ్రామంలో బీసీ బాలికల పాఠశాల నిర్మాణం రూ.9.62 కోట్ల పెండింగ్ బిల్లుల కారణంగా ఆగిపోయిందని ప్రస్తావించారు. గాలేరు- నగరి ఫేజ్-2 కింద ప్యాకేజీ-5లో పనులు పూర్తి చేయడానికి పెండింగ్ బిల్లులు రూ.156.86 కోట్లు ఉండడంతోపాటు అటవీ అనుమతులు ఇవ్వాలని వివరించారు. ప్యాకేజీ 1,2,3 కింద భూ సేకరణకు రూ.35 కోట్లు, పనులు చేపట్టడానికి రూ.620 కోట్లు, అటవీ పరిహారానికి రూ.100.2 కోట్లు అవసరమని ప్రతిపాదించారు. గండికోట రిజర్వాయర్ ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కోసం రూ.336.90 కోట్లు చెల్లించాల్సి ఉందని నివేదికలో పొందుపరిచారు.

**హార్టికల్చర్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి..**

అదేవిధంగా జిల్లాలో సాగవుతున్న వరి, వేరుసెనగ పంటలకు ధీటుగా శనగ, వేరుశనగ, కందులు, మినుము వంటి పప్పుధాన్యాలు, రాగి వంటి తృణ ధాన్యాలు, ఉద్యానపంటల సాగును ప్రోత్సహించడానికి, విస్తీర్ణం పెంచడానికి తీసుకుంటున్న చర్యలపై తమ నివేదికలో పొందుపరిచారు. అరటి, మామిడి, నిమ్మ, పసుపు వంటి పంటల ద్వారా ప్రస్తుతం వస్తున్న రూ.11,220 కోట్ల ఆదాయాన్ని 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.13,300 కోట్లకు పెంచుకునేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. సీఎం చంద్రబాబు జిల్లాను హార్టికర్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతానని చెబుతుండటంతో అందుకు అనుగుణంగానే కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రణాళిక రూపొందించి సమర్పించారు. దీనిపై సీఎం సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఉద్యాన పంటలు నిల్వ చేసుకునేందుకు అవసరమైన యూనిట్లను స్థాపించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు సూచించారు.



**పారిశ్రామిక రంగంపై కూడా ఫోకస్**

ఎంతో కీలకమైన పారిశ్రామిక రంగంపై కూడా కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించి 15 శాతం వృద్ధిరేటు సాధించే దిశగా ప్రణాళికను రూపొందించారు. జిల్లాలో అన్ని రంగాల నుంచి ప్రస్తుతం రూ.55,173 కోట్ల ఆదాయం వస్తోందని వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ.67,215 కోట్లకు పెంచుకోవాలని భావిస్తున్నట్లు కలెక్టర్ తమ నివేదికలో స్పష్టం చేశారు. అందులో పారిశ్రామిక రంగం నుంచి ఏటా రూ.2,836 కోట్ల ఆదాయం వస్తోందని 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆదాయాన్ని రూ.3,320 కోట్లకు పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాకు ఎంతో కీలకమైన కొప్పర్తి పారిశ్రామికవాడకు నీటి సరఫరా పైపులైను నిర్మాణ పనులు సాగుతున్నాయని, వాటిని 2026 నాటికి పూర్తి చేయడంతోపాటు పర్యావరణ అనుమతులను సాధిస్తామని పేర్కొన్నారు.

**మహిళా సంఘాలు మరింత బలోపేతమే లక్ష్యం**

జిల్లాలోని మహిళా స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు కలెక్టర్ తమ నివేదికలో పొందుపరిచారు. 30 వేల సంఘాలకు రూ.2 వేల కోట్ల రుణాలు అందజేసి వాటి ద్వారా 10 వేల ఎంఎస్ఎంఈ యూనిట్ల స్థాపనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున రుణాలు అందించి వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని భావిస్తున్నట్లు తెలిపారు. కడప -బెంగుళూరు రైలు మార్గం ప్రాధాన్యతను కూడా కలెక్టర్ సీఎంకు వివరించారు. దీంతో కలెక్టర్ సమర్పించిన నివేదికపై సంతృప్తి వ్యక్తం చేసిన సీఎం 15 శాతం వృద్ధి రేటు సాధించేందుకు అవసరమైన సహకారం ప్రభుత్వం అందిస్తుందని స్పష్టం చేశారు. పలు సూచనలు తెలిపారు. దీంతో కలెక్టర్ 2025-26 ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి దీనిపై దృష్టి సారించారు. సీఎం చంద్రబాబు నుంచి స్పష్టమైన మార్గదర్శకాలు ఉండటం, అవసరమైన అత్యవసర నిధులకు హామీ లభించడంతో కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి జిల్లా అభివృద్ధిపై ఫోకస్ పెంచారు. ఇప్పటికే దీర్ఘకాలిక భూసమస్యలు, ప్రభుత్వ, అటవీభూముల కబ్జాలు, అక్రమణలపై దృష్టి పెట్టిన కలెక్టర్ అవసరమైన ప్రాంతాల్లో ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటున్నారు. ఇంకా కొన్ని కీలకమైన కబ్జాల్లో సర్వే కొనసాగుతోంది. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై తనదైన శైలిలో చర్యలు తీసుకుంటున్నారు. ఏదిఏమైనప్పటికి కలెక్టర్ మార్కు జిల్లా పాలనపై స్పష్టంగా కనిపిస్తోంది.

# గిన్నిస్ బుక్‌లో మెప్మాకు చోటు

(మొదటి పేజీ తరువాయి)

అందించడం తద్వారా "ఆర్థిక వృద్ధి మరియు సుస్థిర జీవనోపాధిని ఏర్పరచుకొని, సాధికారత ను సాధించడం" ముఖ్య ఉదేశ్యం.

**మెప్మా –** పట్టణాలలోని స్వయం సహాయక సంఘ సభ్యుల ఉత్పత్తుల నాణ్యతను పెంచి, వాటికి అవసరమైన స్టాండర్డ్స్‌ను ఏర్పాటుచేసి, ప్యాకేజింగ్ మరియు బ్రాండింగ్ వంటి వాటిని ఏర్పాటు చేయుటకు నిపుణులైన సంస్థలతో మెప్మా సంస్థ అనుసంధానమై పనిచేస్తున్నది. కాగా, అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2025 సందర్భంగా మార్చి 8వ తేదీ నాడు ఒకే రోజు రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఉత్పత్తులకు పైగా అమ్మకం జరపడం ద్వారా కోటి రూపాయలకు పైగా ఆదాయం సంఘ సభ్యులకు వచ్చేలా చేయుటకు ప్రణాళిక చేయడమైనది. మిషన్ డైరెక్టర్, మెప్మా వారు వైయస్సార్ కడప జిల్లాకు 13,258 ఉత్పత్తుల పైగా అమ్మకం జరపడం ద్వారా సుమారు 5 లక్షలు రూపాయలకు పైగా ఆదాయం సంఘ సభ్యులకు వచ్చేలా చేయుటకు ప్రధాన లక్ష్యంగా ఏర్పాటు చేయడమైనది

**ప్రణాళిక:** ఒపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ ద్వారా వారి ఉత్పత్తులను ప్రమోట్ చేయడం. కడప జిల్లా వ్యాప్తంగా సంఘ సభ్యుల నుండి 672 రకాల ఉత్పత్తులను గుర్తించి అప్డేట్ చేయడమైనది. వాటి అప్లికేషను లింక్ చేయడం జరిగింది. 672 రకాల ఉత్పత్తుల గాను 38 రకాల బ్రాండింగ్ గల ఉత్పత్తులకు ఆమోదం పొందడం జరిగింది. ఈ 38 రకాల బ్రాండింగ్ ఉత్పతులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ప్రీ బుకింగ్ అవకాశం కల్పించడం జరిగింది.

ఈ అవకాశాన్ని ఉపయోగించు కొని జిల్లా నందు 5100 మంది ప్రీ బుకింగ్ చేసుకోవడం జరిగినది. ప్రీబుకింగ్ చేసుకున్న 5100 వినియోగదారులకు మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ఏక కాలంలో డెలివరీ చేయడం జరిగింది. 5100 ఉత్పత్తుల పైగా అమ్మకం జరపడం ద్వారా సుమారు 5,33,420 రూపాయలకు పైగా ఆదాయాన్ని సంఘ సభ్యులు: పొంది ఉన్నారు. మన జిల్లా నే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా లక్ష పైన ఆర్డర్స్ పొంది డెలివరీ చేయడం తో గిన్నిసు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు వారిచే మరియు వరల్డ్ రికార్డు యూనియన్ వారిచే 3 రకాల ప్రపంచ రికార్డ్స్ లను సొంతం చేసుకోవడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా గిన్నిసు బుక్ అఫ్ వరల్డ్ రికార్డు ను తీసుకోవడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ జిల్లా కు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ అవార్డు లు సాధించినందుకు మెప్మా అధికారులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## ఆఫీస్ సబార్డినేట్‌గా నాగలక్షుమ్మ సేవలు మరువలేనివి : ఈఓఆర్‌డి



**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:** మండలం ఎంపీడీవో ఆఫీస్‌లో ఆఫీస్ సబ్ అబార్డినేట్గా విధులు నిర్వర్తిస్తున్న జొల్లు నాగలక్షుమ్మ బుధవారం పదవి విరమణ చేయడం జరిగింది. ఎంపీడీవో ఆఫీస్ సభాభవనం నందు పదవి విరమణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో జమ్మలమడుగు ఈఓఆర్‌డీ ఆఫీస్ పార్టీ నేతగా నాగలక్షుమ్మ సేవలు మరువలేనివని తెలియజేశారు. అనంతరం ఎంపిడిఓ ఆఫీస్ ఏవో జ్ఞాన సుందరమ్మ మాట్లాడుతూ అటెండర్‌గా నాగలక్షుమ్మ జమ్మలమడుగు మండల్ ఆఫీస్ నందు దీర్ఘకాలం సేవలు అందించారని , అందరితో కలుపుగొలుపుగాఉంటూ సేవలందించారని తెలిపారు. అనంతరం పెద్దముడియం మండలం సూపరింటెండెంట్ జ్యోతి మాట్లాడుతూ అటెండర్‌గా నాగలక్షుమ్మ అందరికీ సేవలందిస్తూ, దీర్ఘకాలం పాటు పెద్దమడియంలో ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. పదవి విరమణ అనంతరం ఆమె జీవితం ప్రశాంతంగా ఉండాలని తెలియజేశారు. కార్యక్రమంలో నాగలక్షుమ్మ పిల్లలు, కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో అట్టహాసంగా కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. అనంతరం ఎంపీడీవో ఆఫీస్ సీనయర్ అసిస్టెంట్,జూనియర్ అసిస్టెంట్, అటెండర్‌లు నాగలక్షమ్మకు పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అవగాహనతో తడి పొడి చెత్తతో సంపద సృష్టి

### ఎంపీడీవో రఘురాం..




**వల్లూరు, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో సేకరించే తడి పొడి చెత్త పై గ్రీన్ అంబాసిడర్లు గార్డులకు ప్రాసెసింగ్ పై అవగాహన ఉండాలని ఎంపీడీవో రఘురాం అన్నారు, బుధవారం మండల పరిధిలోని వల్లూరులో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద మండలంలోని అన్ని గ్రామ పంచాయతిల కార్యదర్శులు గ్రీన్ అంబాసిడర్లు గార్డులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు, ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో మాట్లాడుతూ చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాల వద్ద తడి పొడి చెత్తను వేరు చేసి ప్రాసెసింగ్ ద్వారా వర్మి కంపోస్టు తయారు చేయాలన్నారు పంటలు పండించే రైతులకు ఈ వర్మి కంపోస్టు ఎంతో ఉపయోగకరంగా మారుతుంది అన్నారు పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి గ్రామాల్లో ఎక్కడ గాని అపరిశుభ్రత లేకుండా చూడాలన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్పీ దేవేందర్ రెడ్డి తడి,పొడి చెత్త పై సమగ్ర శిక్షణ ఇచ్చారు, ఈ శిక్షణ కార్యక్రమంలో మండలంలోని గ్రామ పంచాయతి కార్యదర్శులు శ్రీనివాసులు, కరిముల్లా, ఓబులేసు, హరీష్,హరిత, సునీత, సుజాత తదితరులు పాల్గొన్నారు..

## మైదుకూరు అర్బన్ సి.ఐ.గా శ్రీ హరి



మైదుకూరు అర్బన్ సి.ఐ.గా బాధ్యతలు చేపట్టిన అనంతరం డిఎస్పీ రాజేంద్ర ప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ హరి. – మైదుకూరు, మేజర్‌న్యూస్ :

## కత్తితో దాడి చేసిన యువకులు అరెస్ట్



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** రాష్ డ్రైవింగ్ చెయ్యవద్దని మందలించినందుకు కక్ష కట్టి కత్తితో దాడి చేసి గాయపరచిన వ్యక్తుల అరెస్ట్. చేసి రిమాండ్ కు తరలించామని సీఐ రోషన్ తెలిపారు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ప్రతాప్ రెడ్డి తో కలిసి ఆయన విలేకరుల సమావేశ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ. అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కడప డి.ఎస్.పి, వెంకటేశ్వర్లు మరియు కమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ . ఎస్.కె, రోషన్ పర్యవేక్షణ లో కమలాపురం ఎస్ ఐ, ప్రతాప్ రెడ్డి మరియు వారి సిబ్బంది రాబడిన ఖచ్చితమైన సమాచారం మేరకు ఈ దినం అనగా 02 వ తేది ఉదయం 09.30 గంటలకు కమలాపురం టౌన్, పుట్లంపల్లె కు పోవు రోడ్డు లో కంచి వరదరాజుల స్వామి గుడి దగ్గర రాష్ డ్రైవింగ్ చెయ్యవద్దని మందలించినాదని కక్ష కట్టి కత్తితో దాడి చేసి గాయపరచిన వ్యక్తులను అరెస్ట్ చేసి వారు నేరానికి ఉపయోగించిన కత్తి, హీరో స్పెండర్ ప్లస్ బైక్‌ను స్వాదీనం చేసుకున్నామని వారు తెలిపారు. కమలాపురం టౌన్, ఇందిరమ్మ కాలనీకి చెందిన షేక్ సల్మాన్ అను వ్యక్తి తన బైక్ పై కమలాపురం టౌన్, ఆక్సా నగర్ వీదులల్లో చాలా వేగంగా తిరుగుతూ ఉంటుండగా, అదే ఏరియా కు చెందిన షేక్ సోహైల్ అనే వ్యక్తి పై షేక్ సల్మాన్‌ను అలా వీధుల్లో బైక్ ను నడపవద్దని ఆక్సిడెంట్ లు జరిగే అవకాశం ఉందని మందలించినాడని సదరు విషయం ను మనస్సులో పెట్టుకుని షేక్ సల్మాన్ తన తండ్రి అయిన మహబూబ్ షరీఫ్ తో కలిసి 31 వ తేది బాదితుడు అయిన సోహైల్ తన ఇంటి ముందు ఉన్న సిమెంట్ రోడ్డు పై నిలబడి ఉండగా కావాలనే బైక్ ను తగిలించి అతను కిందపడిన తరువాత కత్తితో మెడపై పొడిచి బలమైన రక్తగాయం కలుగచెయ్యడం అయినది. అదే సమయం లో విడిపించడానికి వచ్చిన షబాజ్, రియాజ్ అను వారిని కూడా షేక్ సల్మాన్ తన తండ్రి సహాయంతో పొడిచి గాయపరిచారన్నారు. కమలాపురం సర్కిల్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు అనగా గంజా, గ్యాంబ్లింగ్, మట్కా, క్రికెట్ బెట్టింగ్, ఇసుక అక్రమ రవాణా, మధ్యము అక్రమ రవాణాకు సంబందించిన సమాచారాన్ని ప్రజలు డయల్ 112 కు గాని, సి ఐ, కమలాపురం సర్కిల్ 9121100529, ఎస్ ఐ,కమలాపురం 9121100532 ఫోన్ నంబర్లు కు తెలిపి వాటిని అరికట్టుటకు సహకరించవలసినదిగా కోరారు. పై విధముగా సమాచారము ఇచ్చిన వారి వివరాలు గోప్యముగా ఉంచబడుతాయి. పోలీస్ శాఖ తరుపున తగిన పారితోశకము ఇవ్వబడుతుందన్నారు.

## మంత్రి సత్య కుమార్ కు ఎమ్మార్పీఎస్, పిహెచ్‌పిఎస్ నాయకుల సన్మానం




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక పట్టాభిరామ మండీ కాంప్లెక్స్ వీధిలోని కాంప్లెక్స్ లో ఎమ్మార్పీఎస్, విహెచ్ పిఎస్, ఎంఎస్ఎఫ్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, విహెచ్ పిఎస్, ఎంఎస్ఎఫ్, అనుబంధ సంఘాలు విహెచ్ పిఎస్ నాయకులు గురిజాల రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చేస్తున్న పోరాటాల ఫలితంగా ఎన్డీయే ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ను ఆమోదించిందన్నారు.ఈ విషయంలో వారు తనను సన్మానించిన విషయాన్ని తాను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎల్లయ్య మాదిగ, కత్తి ఓబులేసు, శివ, గడ్డం నరసింహులు, తదితర సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నాగబాబు ఉన్నత స్థాయికి ఎదగాలి

### డా.దాసరి రవి శంకర్



**వేంపల్లి మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలో ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానాలకు ఎంపికైన జనసేన నుంచి కొణిదల నాగేంద్ర రావు (నాగబాబు), బుధవారం శాసన మండలి చైర్మన్ మోషేన్ రాజు సమక్షంలో ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేశారు.జనసేనా పార్టీకి ఆయన సేవలు చాలా అవసరమని జనసేన పార్టీ నేత రవిశంకర్ అన్నారు. ఎమ్మెల్సీ నాగబాబు మరిన్ని పదవులను అధిరోహించి జన సైనికుల కోసం అండగా నిలబడతారని ఉన్నత విలువలు కలిగిన నాగబాబు కు ఎమ్మెల్సీ పదీవి ఇవ్వడం ఆనందంగా ఉందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## ఎండియు వాహనాల ద్వారా రేషన్ పంపిణీ శోభన్ బాబు



**యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మేరకు ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా ఎండియు వాహనాల ద్వారా ఇంటింటికి రేషన్ పంపిణీ చేయాల్సిందేనని తహసిల్దార్ శోభన్ బాబు తెలియజేశారు.బుధవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ ఎండియు వాహనాలు ద్వారా ఇంటింటికి రేషను పంపిణీ సక్రమంగా చేయాల్సిందేనని లేనిపక్షంలో ఎండియు వాహనాల ఆపరేటర్ల జీతం ను నిలుపుదల చేస్తామని అన్నారు. మండలంలో 37 ప్రభుత్వ చౌక దుకాణాలు ఉండగా 12 ఎండియు వాహనాలు ఉన్నాయని అన్నారు. ప్రతినెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఎండియు వాహనాల ద్వారా రేషన్ పంపిణీ చేయాలని సూచించారు. రేషన్ డీలర్లు కూడా ఎండియు వాహనాలను సక్రమంగా వినియోగించుకోవాలని అన్నారు. ఎవరైనా ఎండియు వాహనాల ఆపరేటర్లు రేషన్ పంపిణీలో స్పందించకపోతే వెంటనే తమకు తెలియజేయాలని అన్నారు. స్పందించని ఎండియు వాహనాల ఆపరేటర్ల జీతాలను నిలుపుదల చేస్తామని ఆయన హెచ్చరించారు.


## పరిశుభ్రమైన గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దాలి

### డిపిఓ రాజ్యలక్ష్మి,జడ్పి సీఈఓ ఓబులమ్మ




**చెన్నూరు, మేజర్‌న్యూస్:** ప్రతి గ్రామ పంచాయతీని పరిశుభ్రమైన గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దాలని జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి,జడ్పి సీఈఓ ఓబుళమ్మ అన్నారు.స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా చెన్నూరు మేజర్ గ్రామ పంచాయతీలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో గ్రామ పంచాయతీలలో ఘన వ్యర్థలా నిర్వహణపై ఈఓపిఆర్డి సురేష్ బాబు ఆధ్వర్యంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు,హరిత రాయబారులకు నిర్వహిస్తున్న (హాండ్స్ ఆన్ ట్రైనింగ్ ) శిక్షణ కార్యక్రమానికి జడ్పీ సీఈవో ఓబులమ్మ,డిపిఓ రాజ్యలక్ష్మి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు శిక్షణ కార్యక్రమాన్ని గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డిపిఓ రాజలక్ష్మి మాట్లాడుతూ పంచాయతీలను ఆదర్శ, పరిశుభ్రమైన పంచాయతీల కోసం సంకల్పంతో ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు.అనంతరం జడ్పీ సీఈఓ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ప్రతి ఒక్కరూ పచ్చదనం పెంపొందించాలని చట్టం ఉపయోగించి పచ్చదనంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం ఈఓపిఆర్డి సురేష్ బాబు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలను పరిశుభ్రంగా ఉండాలంటే ఎలా చేయాలి, ప్రజా ప్రతినిధులు ప్రజల సహకారం ఎలా కోరాలి, ఘన ద్రవ వ్యర్థాలను ఎలా శుభ్రంగా పెట్టాలి చెన్నూరు మండలాన్ని ఆదర్శ మండలగా ఎలా తీర్చిదిద్దాలి అనే అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, సర్పంచ్ వెంకటసుబ్బయ్య, టిడిపి కన్వీనర్ కల్లూరు విజయభాస్కర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శులు,హరిత రాయబారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సత్య కుమార్‌ను సన్మానించిన హరి ప్రసాద్



**కడప - మేజర్‌న్యూస్ :** కడప జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడు ప్రమాణ స్వీకారానికి కడపకు బుధవారం విచ్చేసిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ను టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ కలిసి, ఆయనకు దృశ్యాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధిపై హరి ప్రసాద్ మంత్రితో చర్చించారు. పలు సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు.

## కడప బార్ అసోసియేషన్ అధ్యక్ష, మెంబర్స్‌కు అభినందనలు

### ఐఏఎల్ జిల్లా జనరల్ సెక్రెటరీ విజయ మారుతి రెడ్డి

**కడప లీగల్ - మేజర్‌న్యూస్ :** కడప బార్ అసోసియేషన్ ఎన్నికల్లో గెలుపొందిన ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏ ఎల్) సభ్యులకు ఐఏఎల్ జిల్లా జనరల్ సెక్రెటరీ జి.విజయ మారుతి రెడ్డి, కడప నగర అధ్యక్షులు రామకొండయ్యలు అభినందనలు తెలిపారు, కడప బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఐఏఎల్ సభ్యులు కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులుగాను, మెంబర్స్ గాను ఎన్నిక కావడం అభినందనీయమని వారికి మా యొక్క అభినందనలు తెలియజేస్తున్నామని తెలిపారు, ఐఏల్ సభ్యులైన జీ.వి రాఘవరెడ్డి కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులుగాను,జనరల్ సెక్రటరీగా వి.చంద్రవదన, వైస్ ప్రెసిడెంట్ గా ఏ.ఉమాదేవి,లైబ్రరీ సెక్రటరీగా ఐ.రాజా, ట్రెజరర్‌గా బి. సురేష్ కుమార్, స్పోర్ట్స్ సెక్రటరీగా చిన్నయ్యలు ఎన్నిక కావడంపై అసోసియేషన్ తరపున వారికి మా యొక్క అభినందనలు తెలియజేస్తున్నామని తెలిపారు.

## విజిబుల్ పోలీసింగ్‌తో ప్రజల భద్రతకు భరోసా



**కడప క్రైమ్ - మేజర్‌న్యూస్ :** విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసులకు కడప జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీసు అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. అనుమానితులను విచారించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.

## ఎలుగుబంటి సంచారం

### భయాందోళనలో ప్రజలు



**అట్లూరు,మేజర్‌న్యూస్:** అట్లూరు మండలంలోని కొండూరు గ్రామంలో గత నాలుగు రోజులుగా నల్లకుంట చెరువులోని కంప చెట్ల నుంచి రాత్రి వేళలో ఎలుగుబంటి వీధుల్లోకి వస్తోందని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు కుక్కలు వెంటపడడంతో ఎలుగుబంటి కంపచెట్లల్లోకి వెళ్తోందని ఏ సమయంలో ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్నారు అటవీ అధికారులు చొరవ చూపి వన్యప్రాణుల దాడుల నుంచి రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

## కస్తూరిబాలో - మెరుగైన విద్య వసతులు

### విస్తృత ప్రచారంలో ఉపాధ్యాయ బృందం




**వల్లూరు, మేజర్‌న్యూస్:** ప్రైవేటు పాఠశాలలకు దీటుగా కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాల కళాశాలలో మెరుగైన వసతులు విద్యను అందించి మంచి ఫలితాలు రాబడుతున్నామని జిసిడిఒ అనిత పేర్కొన్నారు, బుధవారం మండల పరిధిలోని వల్లూరులో మండల విద్యాశాఖ అధికారి-2 విజయ రెడ్డి ఆ కళాశాల ప్రిన్సిపల్ నషీం మునిషా ఆధ్వర్యంలో ఉపాధ్యాయని బృందం విస్తృత ప్రచారం నిర్వహించారు. గ్రామంలో తల్లిదండ్రులను కలిసి బాలికల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తామన్నారు, పైసా ఖర్చు లేకుండా మంచి విద్య పుస్తకాలుతో పాటు మెరుగైన వసతి భోజన సదుపాయాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు, ఈ అవకాశాన్ని బాలికల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు, వీలైనంత తొందరగా కస్తూరిబాలో అడ్మిషన్లకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## ఆధార్ క్యాంపులు ఏర్పాటు

### ఎంపీడీవో జ్యోతి

**కమలాపురం మేజర్‌న్యూస్:** కమలాపురం మండలంలోని సచివాలయాల్లో ఈనెల 1, 2 వారాల్లో నాలుగు రోజులు ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జ్యోతి ఒక్రపకటనలో తెలిపారు. మండలంలోని పెద్ద చెప్పలి,చిన్న చెప్పలి,ఎర్రగుడిపాడు, నల్లింగాయపల్లి సచివాలయాల్లో 3వ తేదీ నుంచి 5 వరకు ఉంటుందన్నారు. అలాగే కమలాపురం సచివాలయం-1, 2, జంబాపురం,పందిళ్ళపల్లి సచివాలయంలో 8 నుంచి 11 వరకు ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

## జిల్లాకే వన్నెతెచ్చిన గానుగపెంట!

### అభినందన సభలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు ప్రశంస




**కడప టౌన్ - మేజర్‌న్యూస్ :** ప్రముఖ సాహితీవేత్త, భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత విద్వాన్, డాక్టర్ ,గానుగపెంట హనుమంతరావు వైయస్సార్ కడప జిల్లాకే వన్నె తెచ్చారని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వర నాయుడు ప్రశంసించారు. బుధవారం కడప కలెక్టరేట్ లోని డిఆర్వో కార్యాలయంలో, విశ్వావసు నామ ఉగాది రాష్ట్ర ప్రభుత్వ పురస్కారాన్ని హనుమంతరావు అందుకున్న సందర్భంగా, ఆయనను సత్కరించి, అభినందించారు. డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ, హనుమంతరావు ఉత్తమ ఉపాధ్యాయునిగా, రచయితగా, పాత్రికేయునిగా, కవయిత్రి మొల్ల సాహితీ సేవా దురంధరునిగా, వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ఉపాధ్యక్షులుగా వివిధ కోణాలలో సేవలు చేసి, గతంలో రాష్ట్రపతిచే, ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారిచే సత్కారం పొందడం జిల్లాకే గర్వకారణం అన్నారు. హనుమంతరావు మాట్లాడుతూ, నా నిరంతర తపన నన్ను ఈ స్థాయికి చేర్చిందనీ, రక్తబంధువుల కంటే ,సాహితీ బంధువులు ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఎక్కువ మందిని పొందానన్నారు. వారి ఆశీస్సులే నాకు శ్రీరామరక్ష అని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో బీసీ సంఘం అధ్యక్ష కార్యదర్శులు లింగమూర్తి, గోవింద నాగరాజు, కార్యవర్గ సభ్యుడు అంజి, విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్ ,రామ్మూర్తి నాయుడు, కోశాధికారి నూనె నాగేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగముని రెడ్డి, ఉపాధ్యక్షులు పెండ్లిమర్రి మల్లయ్య, రాధాకృష్ణ, మొల్ల సాహిత్య పీఠం మహిళా విభాగం కార్యదర్శి కొండూరు స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు. హనుమంతరావును, డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు పూలమాల, శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు.

## రేపు దివ్యాంగులకు సదరం స్లాట్ ప్రారంభం

అట్లూరు, మేజర్‌న్యూస్: ఏపీ ప్రభుత్వం దివ్యాంగులకు గత కొంతకాలంగా నిలిపివేసిన సదరం స్లాట్లు తిరిగి ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది ఏప్రిల్ 4వ తేదీ నుండి సదరం స్లాట్లు అందుబాటులో ఉంటాయి ఏప్రిల్, మే, జూన్ నెలలకు కలిపి సదరం స్లాట్లు అందుబాటులో ఉంటాయి అట్లూరు మండలంలోని అర్హులైన దివ్యాంగులు సదరం స్లాట్లను రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో మీకు దగ్గర్లోని మీసేవ కేంద్రంలో కానీ సచివాలయాలలో కానీ రిజిస్ట్రేషన్ చేసుకోగలరు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లు పేరుతో అర్హులై న వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దాదాపు 28 రకాల పింఛన్లను పంపిణీ చేస్తోంది.

## జిల్లా ఆసుపత్రిలో తాగునీటి వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు కోసం అనుమతి ఇవ్వాలి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా ఆసుపత్రిలో తాగునీటి వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు కోసం అనుమతి ఇవ్వాలని సమితి ప్రతినిధులు కోరారు. ఈ మేరకు సమితి ప్రతినిధులు బుధవారం ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను కలిసి తమ అభ్యర్థనను వినిపించారు. ఈ అనుమతిని పొందడానికి సంస్కృతి సేవ సంస్థ అధ్యక్షులు వంటేరు శ్రీనివాసులు రెడ్డి, జిల్లా ఆసుపత్రి అభివృద్ధి సభ్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. అలాగే, మన ప్రజా సేవా సమితి గౌరవాధ్యక్షులు గజ్జల వెంకటేశ్వర రెడ్డి ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించారు.ఈ సందర్భంగా ఆరోగ్య శాఖ మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిశుభ్రమైన తాగునీటి సరఫరికి అనుమతి మంజూరు చేయిస్తాను. అంతేకాక, వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి కూడా హాజరవుతానని హామీ ఇచ్చారు.మన ప్రజా సేవా సమితి అధ్యక్షుడు ఎం.డి. అయూబ్ ఖాన్ మాట్లాడుతూ, "ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు శుభ్రమైన తాగునీరు అందించాల్సిన అవసరం ఎంతో ఉంది. అందుకే, ఈ వాటర్ ప్లాంట్ కోసం అనుమతి కోరామని, త్వరలోనే దీనిని కార్యరూపంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం తరపున అనుమతి లభించిన అనంతరం, ఈ వాటర్ ప్లాంట్‌ను తక్షణమే అమలు చేసి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకుంటామని మన ప్రజా సేవ సమితి అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు కోరారు.

## మంత్రి సత్య కుమార్‌ను కలిసిన ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** కడప నగరంలో భారతీయ జనతా పార్టీ (బిజెపి) నూతన అధ్యక్షుడు జంగిటి వెంకటసుబ్బారెడ్డి ప్రమాణ స్వీకారంలో రాష్ట్ర వైద్య మంత్రి వర్యులు సత్య కుమార్‌ను కలిసిన కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, కమలాపురం నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి సహకరించాలని కోరారు, అనంతరం బిజెపి కడప జిల్లా నూతన అధ్యక్షుడు జంగిటి వెంకటసుబ్బారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు, ఆయన తోపాటు నియోజకవర్గంలోని టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిట్టా మాధవరెడ్డిని పరామర్శించిన రెడ్యం

### దాడి చేసిన వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలి

**చెన్నూరు మేజర్‌న్యూస్ :** చెన్నూరు పంచాయతీలోని బుద్దాయపల్లెకు చెందిన వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా యాక్టివిస్ట్ మిట్టా మాధవరెడ్డి పై దాడి చేసిన టిడిపి వర్గీయులు పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు తక్షణం వారిని అరెస్ట్ చేయాలని వైఎస్ఆర్సిపి నేత ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం సాయంత్రం బుద్దాయపల్లెలోని మాధవరెడ్డి స్వగృహంలో వారిని పరామర్శించి జరిగిన విషయాలను అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. మీకు వైఎస్ఆర్సిపి అండగా ఉంటుందని రెడ్యం భరోసా కల్పించారు.టిడిపి అక్రమాలను సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి తెస్తుండడంతో దాడి చేశారన్నారు.ఇలాంటి దాడులతో అక్రమాలను వెలుగులోకి రాకుండా అడ్డుకోవడంలో భాగంగా మిట్టా మాధవరెడ్డి పై దాడి చేసి తీవ్రంగా గాయపరచడం ఆటవిక,పైశాచిక చర్యని రెడ్యం పేర్కొన్నారు.

# అరటి మొక్కలకు రక్షణ కవచం ఈతమండలు



పులివెందుల మేజర్ న్యూస్ అరటి పంట సంరక్షణ కోసం అన్నదాతలు సరికొత్త ప్రయోగం చేపడుతున్నారు. పంటకు రక్షణ కవచంగాఈత మండలు ఉపయోగిస్తున్నారు. మొలక దశలో పంటను రక్షించుకోవాల్సిన అవసరం ఉంది. ఇందుకు పెద్ద పెద్ద చదువులు సాంకేతిక విద్య వంటి ఉన్నత చదువులు చదవాల్సిన అవసరం లేదని వారికి ఉన్న పరిజ్ఞానం మేరకు వివిధ రకాల పద్ధతులను పాటిస్తూ ఆశించిన ప్రయోజనాలను సాధిస్తున్నారు మన రైతులు. ఇందుకు అరటిపంట ఒక ఉదాహరణ. ప్రస్తుతం నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో రైతులు అరటిపంట రక్షణకు ఈత మండలు ఉపయోగిస్తు న్నారు. విపరీతమైన ఎండలకు అరటి పిలక ఎదగాలంటే చాలా కష్టం. అవి ఆదిలోనే చని పోయే అవకాశం కూడా ఉందని రైతులు చెబు తున్నారు. ఈ స్థితిలో పిలక కొంత ఎదుగుదల వచ్చేవరకు ఈత మండలు ఉపయోగించడం కనిపిస్తోంది. పిలక దశలో ఈత మండలు ఇటువంటి పద్ధతులకు సుమారు ఎకరాకు ఐదు నుంచి 8వేల రూపాయల వరకు ఖర్చు వస్తుం దని రైతులు వెల్లడించారు. ఈత మండలు వేయడం వలన పందుల బెడద నుండి కూడా కాపాడుకోవచ్చని రైతులు చెప్తున్నారు. వేరు శనగ పంటకు కూడా రైతులు సరికొత్త పద్ధతు లను అనుసరిస్తున్నారు. ఇటీవల కాలంలో పంట పొలాలకు అడవి జంతువుల బెడద ఎక్కు వైంది. ఈ స్థితిలో పంట చుట్ట గతంలో విద్యుత్ తీగలు వేసేవారు. అయితే అది ప్రాణాపాయం అని భావించిన రైతులు కొత్త పద్ధతులు ఎంచుకున్నారు. పొలం చుట్టూ చీరలు అమర్చడం చేస్తున్నారు. దీనివల్ల అడవి జంతువులు పంట పొలాల్లోకి రావని చెబుతున్నారు. ఇలా పంట రక్షణ కోసం రైతులు వివిధ రకాల పద్ధతులను పాటిస్తున్నారు

# నరసన్న పల్లెలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గోవిందమాంబ విగ్రహాలతో గ్రామోత్సవం

బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి శ్రీ మాత గోవింద మాంబ ఉత్సవ విగ్రహాలు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం నుండి ప్రతి సంవత్సరం ఉగాది పండుగ రోజున ఊరేగింపుగా నరసన్న పల్లెకు తీసు కెళ్తారు. అక్కడ పురవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించి కాయ కర్పూరం ఇచ్చి వారి ముక్కుని తీర్చుకుంటారు. బుధవారం మళ్లీ ఊరేగింపుగా పిల్లలు పెద్దలు రంగులు చల్లుకుంటూ జై వీరబ్రహ్మ జై గోవింద మాంబ జై నినాదాలతో వీరబ్రహ్మేంద్రస్వామి చేరుకున్నారు. ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ,మేనేజర్ ఈశ్వ రయ్య చారి, మఠాధిపతులకు నరసన్న పల్లి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.




# గిట్టుబాటుకాని...కొర్రపంటసాగు

## తగ్గిపోయిన పంట దిగుబడులు ... చేసిన కష్టానికి అందని ధరలు



రాజుపాళెం,మేజర్ న్యూస్: పంట సాగులో సరైన దిగుబడులు గిట్టుబాటు ధరలు లేనప్పుడు రైతులు పడిన కష్టానికి ఫలితం దక్కడం లేదు పెట్టిన పెట్టుబడులకు చేతికి చిల్లిగవ్వ మిగలని పరిస్థితి ఏర్పడుతోంది గత మూడు నాలుగుఏళ్లుగా ఈ ప్రాంతంలోని రైతులు కొర్ర పంటను సాగు చేస్తున్నారు ఇటీవల కాలంలో ఆరోగ్య రీత్యాకొర్రలో ఉన్న పోషక విలువలు పరంగా ఈ పంట సాగు కు ప్రాముఖ్యత పెరిగింది దానికి అనుగుణంగా జనవరి నెలలో రైతులు నీటి ఆధారంగా కొర్ర పంటనుసాగు చేస్తున్నారు పంట కాల వ్యవధి తక్కువ కాలం ఉన్నందువల్ల ఈ పంట సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు ప్రస్తుతంతీరా పంట చేతికి వచ్చాక ధరలు పడిపోయాయి క్వింటా కొర్రల ధరలురూ2,600 వేలతో వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు గత ఏడాది అంతకు మునుపు క్వింటా కొర్రలురూ5,600 వేల వరకు ధర పలికింది ఈ పంట సాగులో ఎకరాకు10నుంచి 15క్వింటాళ్ల వరకురైతులు దిగుబడులు సాధిస్తారు ప్రస్తుతం పంటనూర్పుల ప్రకారం ఎకరాకు4 నుంచి 6 క్వింటాళ్ల దిగుబడులు వచ్చాయి తగ్గిపోయిన దిగుబడులు ధరలతో కొర్ర రైతులు ఆందోళన చెందుతున్నారు ఈ పంట సాగులో 4 తడులు సాగునీటిని అందించాల్సి ఉంటుంది రెండవ పంటగా కొర్ర పంటను రాజుపాళెం మండలంలో నీటి ఆధారంగా సుమారుగా 600 ఎకరాల్లో ఈ పంట సాగు చేశారు గతంలో మంచి దిగుబడులు ధరలు అందుకున్న రైతాంగానికి ప్రస్తుతం అనుకున్న మేర దిగుబడులు రాక ధరలు తగ్గిపోయికొర్ర రైతులు నిరాశ పడుతున్నారు

# మోదీ లక్ష్యం వికసిత్ భారత్

## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

## బిజెపి జిల్లా అధ్యక్షులుగా జంగిటి వెంకటసుబ్బారెడ్డి ప్రమాణ స్వీకారం



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ఏప్రిల్ 02: 2047 నాటికి కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు స్వర్ణాంధ్ర లక్ష్యంగా పనిచేస్తూ ఉత్తమ పాలన అందిస్తూ ముందుకు సాగుతున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి వై.సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈ దిశగా కూటమి ప్రభుత్వంలో ఉన్న అన్ని పార్టీలు లక్ష్యాలను సాధిం చేందుకు నిరంతరం కృషి చేయాలని పేర్కొన్నారు. బీజేపీ జిల్లా అధ్య క్షులుగా జంగిటి వెంకట సుబ్బారెడ్డి మంత్రి సత్యకుమార్ యాదవ్ హరిత కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సత్యకుమార్ మాట్లాడుతూ 2047 వాటికి అటు కేంద్రం, ఇటు రాష్ట్రం సంపూర్తి సంపూర్ణ యోజనను సాధిస్తాయని అన్నారు. మోడీ చంద్రబాబు ఇద్దరూ పేదరికం అనేది లేకుండా చేసేందుకు తీవ్ర ప్రయాత్నాలు చేస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో దేశానికి బీజేపీ మాత్రమే దిక్సూచి లాంటిందని అన్నారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలన్ని ఒక్కటిగా అమలు జేస్తూ ముందుకు సాగుతుంది అన్నారు ప్రజలు ఇచ్చిన తీర్పును వైసిపి నాయకులకు మింగుడు పడకలేక కూటమి ప్రభుత్వంపై నిత్యం విమర్శలు చేయడం శోచనీయమన్నారు బిజెపి జిల్లా నూతన అధ్యకుడిగా ప్రమాణం చేసిన వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో బిజెపి పటిష్టతకు అభివృద్ధి కి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి బిజెపి నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి. సింగారెడ్డి రామచంద్రా రెడ్డి బాలకృష్ణ యాదవ్. వంగల శశి భూషణ్ రెడ్డి బొజ్జ రోషన్న కర్నాటి ఎల్లారెడ్డి ముల్లపాక శ్రీనాథ్ రెడ్డి పద్మావతి బాయ్ భాను ప్రకాష్ జనసేన నాయకులు శంకర శ్రీనివాస్ రంజిత్ పాల్గొన్నారు వైసిపి డాక్టర్స్ విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వై శివ నాయక్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో బంజారాలు సత్యకుమార్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. సత్యకుమార్‌యాదవ్ స్వాతం పలికారు

# అవగాహనతో తడి పొడి చెత్తతో సంపద సృష్టి : ఎంపీడీవో రఘురాం



వల్లూరు,మేజర్ న్యూస్ గ్రామాల్లో సేకరించే తడి పొడి చెత్త పై గ్రీన్ అంబాసిడర్లు గార్డులకు ప్రాసెసింగ్‌పై అవగాహన ఉండాలని ఎంపీడీవో రఘురాం అన్నారు, బుధవారం మండల పరిధిలోని వల్లూరులో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద మండలంలోని అన్ని గ్రామ పంచాయతిల కార్యదర్శులు గ్రీన్ అంబాసిడర్లు గార్డులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు,ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో మాట్లాడుతూ చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాల వద్ద తడి పొడి చెత్తను వేరు చేసి ప్రాసెసింగ్ ద్వారా వర్మి కంపోస్టు తయారు చేయాలన్నారు పంటలు పండించే రైతులకు వర్మి కంపోస్టు ఉపయోగకరంగా మారుతుంది అన్నారు కార్యక్రమంలో ఆర్పీ దేవేందర్ రెడ్డి తడి, పొడి చెత్తపై సమగ్ర శిక్షణ ఇచ్చారు, ఈ శిక్షణ కార్యక్రమం లో మండలంలోని గ్రామ పంచాయతి కార్యదర్శులు శ్రీని వాసులు,కరిముల్లా, ఓబులేసు, హరీష్,హరిత,సునీత,సుజాత పాల్గొన్నారు.

# పశువులకు నీటి తొట్టి కట్టించడానికి శంకుస్థాపన



లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలం లింగాల గ్రామంలో బుధవారం పశువుల నీటి తొట్టి కి అధికారులు శంకుస్థాపన చేశారు. వేసవి కాలంలో పశువులు అడవికి పోయి వచ్చి నీటి కోసం ఎక్కడంటే అక్కడ తిరుగుతూ ఉంటాయి. నీటిని తాగడం కోసం ఉపాధి హామీ పథకం కింద నీటి తొట్టిలు వచ్చాయి. లింగాల గ్రామంలో నీటి తొట్టి కట్టించా లని బుధవారం టిడిపి నాయకుడు సూర్యప్రకాశ్ రెడ్డి టెంకాయ కొట్టి శంకు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్‌లు సత్యానంద రెడ్డి, పీటర్, ఫీల్డ్ అసిస్టెంట్ రవి తేజ పాల్గొన్నారు.

# 4న కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల 51వ వార్షికోత్సవ వేడుకలు



కడప మేజర్ న్యూస్ పట్టణంలోని కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో ఏప్రిల్ 4వ తేదీన ఘనంగా వార్షికోత్సవ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ వి.సలీం భాషా తెలియ జేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లా డుతూ కళాశాలను స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇటీవల కాలంలోనే ఘనంగా స్వర్ణోత్సవ వేడుకలను నిర్వహించా మని, ప్రస్తుతము 51వ కళాశాల వార్షికోత్సవ ఏప్రిల్ 4వ తేదీన తమ కళాశాల ఆడిటోరి యంలో స్టూడెంట్ యూనియన్ కమిటీ యొక్క ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పడం జరిగింది. ఈ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా కడప జిల్లా ఎస్పీ శ్రీ ఈజి. అశోక్ కుమార్ గౌరవ అతిథిగా యోగి వేమన విశ్వవిద్యాలయం నుండి రిజిస్టర్ ప్రొఫెసర్ పి.పద్మా హాజరవుతారని ప్రిన్సిపల్ చెప్పడం జరిగింది. ఈ వార్షికోత్సవ వేడుక ఉదయం 9 గంటలకు సాంప్రదాయ బద్ధంగా అతిథుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలనతో, ప్రార్థన గీతము సాంప్రదాయ నృత్యంచే ప్రారంభమగును. తర్వాత అతిధుల ఉపన్యాసం ఉంటుంది. అనంతరము కళాశాలలోని ప్రతి గ్రూపు నందు అత్యధిక మార్కులతో ప్రతిభ కలిగిన విద్యార్థులందరికీ, ఎన్ఎస్ఎస్ ఎన్సిసిలో ఉత్తమ సేవలు అందించిన విద్యార్థులకు కళా శాల తరపున జ్ఞాపికలను, ప్రోత్సహ బహుమతులను అందజేయడం జరుగుతుంది.

# 50శాతం సబ్సిడీపై రైతులకు వ్యవసాయ పనిముట్లు అందజేత

## వ్యవసాయ శాఖ ఏడి నాగరాజు



బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్ బద్వేల్ డివిజన్ పరిధిలోని వీరపల్లి, తిప్పనపల్లి గ్రామాలకు చెందిన ముగ్గురు రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 50 శాతం సబ్సిడీపై బుధవారం పంపిణీ చేసినట్లు ఆయన తెలిపా రు ఈ సందర్భంగా రైతులకు సంబంధించి16 లీ టర్ల సామర్థ్యం కల బ్యాటరీ స్ప్రేయర్, హోండా కంపెనీ పవర్ స్ప్రేయర్, ఈనాడు గొర్రు పంపిణీ చేయడం జరిగింది .తిప్పనపల్లి, వీరపల్లి గ్రామాలకు చెందిన రైతులకి ఈ సస్యరక్షణ పరికరాలు, ట్రాక్టర్ ఆధారిత పనిముట్లు ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల్లో 25 మందికి పైగా రైతులు వారు కట్టాల్సిన వాటా మొత్తాన్ని చెల్లించడం జరిగింది .ట్రాక్టర్ ఆధారిత పనిముట్లు సస్యరక్షణ పరికరాలు,గొర్రు, గుంటక, రోటవేటర్ ఇలాంటి పనిముట్లు వ్యవసాయ యాంత్రికరణ పథకం కింద 50% సబ్సిడీపై అందజేస్తామన్నారు.కావున రైతు సోదరులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలి .రైతు కట్టాల్సిన మొత్తాలను ఆన్లైన్ పేమెంట్ ద్వారా మాత్రమే చెల్లించాలి. నగదును ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వరాదు.ఫోన్ పే,ద్వారా గాని క్రెడిట్ కార్డు ,డెబిట్ కార్డ్స్ ,పర్సనల్ బ్యాంకింగ్ ,ద్వారా మాత్రమే చెల్లించాలి .ఆగ్రోస్ సంస్థ నోడల్ ఏజెన్సీ గా వ్యవహరిస్తుంది.డబ్బు చెల్లించిన తర్వాత పర్చేస్ ఆర్డర్ జనరేట్ అవుతుంది. తదుపరి సదరు కంపెనీ ఈ పనిముట్లను వారం రోజుల లోపల పంపిణీ చేయడం జరుగుతుంది . అన్నారు. అనంతరం రైతు సేవా కేంద్రం సహాయకులు, మండల స్థాయి అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకులు తనిఖీ చేశారు ధ్రువీకరించాల్సి ఉంటుంది. వినియోగ పత్రాన్ని సమర్పించవలసి ఉంటుంది. 2024-25 సంవత్సరములో యాంత్రికరణ కింద మండలాల వారీగా రైతు సేవా కేంద్రాల వారిగా నిధుల కేటాయింపు జరిగింది. కావున రైతు సోదరులు ఈ సదవకాశాన్ని సద్విని యోగం చేసుకుని వారికి అవసరమైన వ్యవసాయ పనిముట్లు సస్యరక్షణ పరికరాలను పొందవలసిందిగా మనవి. అలాగే రైతు సోదరులు విశిష్ట గుర్తింపు సంఖ్య ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకుని ప్రభుత్వ ప్రయోజనాలు పొందవలెను. పట్టా దరఖాస్తు పుస్తకం ,ఆధార్ కార్డు ఆధార్ మొబైల్ లింక్ అయినటువంటి మొబైల్ నెంబర్లతో తక్షణం, రైతు సేవ కేంద్రంలో సంప్రదించాలి. రెండు మూడు నాలుగు తేదీలలో ఈ ప్రక్రియ కొనసాగుతుంది

# నేడు వైవీయూలో ఉద్యోగ రిక్రూట్మెంట్ డ్రైవ్

## బయోకాన్ మల్టీ నేషనల్ కంపెనీ ప్రతినిధులు రాక

పెండ్లిమర్రి మేజర్ న్యూస్ యోగి వేమన విశ్వవిద్యాలయంలో ఈనెల 3వ తేదీన క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ కళాశాల ప్రధాన ఆచార్యులు ప్రొఫెసర్ ఎస్ రఘునాథరెడ్డి తెలిపారు. ఉద్యోగాల ఎంపికలకు ప్రముఖ మల్టీ నేషనల్ బయో ఫార్మాషుటికల్ కంపెనీ 'బయోకాన్' విద్యాలయానికి రానుందని తెలిపారు. ఆ కంపెనీ ప్రొడక్షన్ విభాగంలో ఉద్యోగాలకు బీఎస్సీ కెమిస్ట్రీ,ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, డిప్లొమా - కెమికల్, బీటెక్ - కెమికల్ అర్హతలు కలిగి ఉండాలన్నారు. క్వాలిటీ కంట్రోల్ విభాగములో ఉద్యోగాల కోసం ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, మైక్రోబయాలజీ అర్హతలు ఉండాలన్నారు. ఇంజనీరింగ్ అండ్ మెయింటెనెన్స్ విభాగాలలో ఉద్యోగాల కోసం మెకానికల్, ఈఈఈ,ఈసీ, ఇన్స్ట్రుమెంటేషన్‌లో బిఈ, బీటెక్, డిప్లొమా అర్హతలు ఉన్నవారు అర్హులన్నారు. 2023, 2024, 2025 బ్యాచ్‌లలో చదివిన, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు మాత్రమే డ్రైవ్‌లో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. విద్యార్థులు వారి బయోడేటా తో విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని ఏపీజే అబ్దుల్ కలాం కేంద్ర గ్రంథాలయంలో జరిగే ఇంటర్వ్యూలకు నేరుగా హాజరు కావాలన్నారు. ఎంపికైన వారు హైదరాబాద్ వైజాగ్ నగరాలలో జాబ్ చేయాల్సి ఉంటుందన్నారు. అర్హులైన విద్యార్థులు జిల్లాలో ఏ కళాశాలలో చదివినప్పటికీ డ్రైవ్‌కు హాజరు కావచ్చన్నారు...

# చంద్రబాబు ఒక ముస్లిం ద్రోహి

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వేలూరు శ్రీనివాస్ రెడ్డి



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ ముస్లింలకు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను హరించడానికే వక్ఫ్ సవరణ బిల్లు ఏర్పాటు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేలూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ముస్లింల మనోభావాలు దెబ్బతీయడమే మోడీ అజెండా అన్నారు. మైనారిటీల ప్రయోజనాలను దెబ్బతీసే బిల్లుకు టీడీపీ, జనసేన మద్దతు తెలపడం దారుణంగా ఉంది అన్నారు. టీడీపీ సెక్యులర్ ముసుగు దీంతో తొలిగి పోయిందన్నారు. చంద్రబాబు మోసంబయటపడింది అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు ఇవ్వాలని విప్ జారీచేసిన చంద్రబాబు ఒక ముస్లిం ద్రోహి అని ఆయన ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అన్నారు. ముస్లింలకు మేలుజరగాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.

# 50 కార్ల తో బీజేపీ మహిళమోర్చ ప్రత్యేక కాన్వాయ్

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారం ప్రొద్దుటూరు లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన విషయం విధితమే. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున వాహనాలు, వేషాలు, డి జెల తో భాజపా నాయకులు స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా కోశాధికారి జయలక్ష్మి తరపున పెద్ద ఎత్తున మహిళలు, 50 కార్లతో కాన్వాయ్ ఆయనకు ఘన స్వాగతం పలికారు. ప్రధాన వీధుల వెంట సాగిన ఆయన ర్యాలీలో సత్య కుమార్ యాదవ్ తరపున మిత్ర బృదం, నాయకులు, స్నేహితులు పాల్గొన్నారు. దాదాపు 200 కార్ల కాన్వాయ్ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.



# మరమ్మత్తుల కారణంగా రోజు విడిచి రోజు నీటి సరఫరా

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: మరమ్మత్తుల కారణంగా పట్టణంలో రోజు విడిచి రోజు నీటి సరఫరా వుంటుందని కమిషనర్ మల్లికార్జున ఒక ప్రకటనలో తెలిపారు. అమృత్ పథకం క్రింద పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మేజర్స్ మేఘా ఇంజనీరింగ్ వర్క్స్ వారు ఏర్పాటు చేసిన 900 ఎంఎం డయా పంపింగ్ లైన్ జమ్మలమడుగు రోడ్, రైల్వే స్టేషన్ నందలి పొలాల వద్ద ఎక్కువగా లీకేజీ వచ్చిందని, ఈ నేపథ్యంలో లీక్ అరికట్టుటకు పంపింగ్ నిలిపివేశామని వివరించారు. దీనికి సంబంధించిన మరమ్మత్తులు గురువారం నుంచి చేపట్టబోతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు వరకు పట్టణంలోని అన్నీ ప్రాంతాల ప్రజలకు నీటి సరఫరా రోజు మార్చి రోజు అనగా రెండు రోజులకు ఒకసారి నీటి సరఫరా జరుగుతుందని వివరించారు. కావున పట్టణ ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

# లింగాల హైస్కూలు అటెండర్ షరీఫ్‌కు పదవీవిరమణ సన్మానం

లింగాల మేజర్ న్యూస్ : లింగాల హైస్కూల్లో అటెండర్‌గా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఆఫీస్ సబార్డినేట్ మహమ్మద్ షరీఫ్ దంపతులను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు జ్ఞాపిక అందజేసి, పూలమాల వేసి, శ్యాలువాతో ఘనంగా సత్కరించారు. తదనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు మేళతాళాలతో ఘనంగా ఆయన ఇంటివరకు తీసుకువెళ్లి వీడ్కోలు పలికారు.అనంతరం విద్యార్థులకు విందుభోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ ప్రసాద్, ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి, కృష్ణమోహన్, సురేష్ రెడ్డి, రఘునాథ రెడ్డి, బాబయ్య, షరీఫ్ కుటుంబ సభ్యులు మస్తాన్ భాష, రియాజ్ ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





# బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం

బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ బద్వేల్ పట్టణంలో కూరగాయల మార్కెట్ దగ్గర బలిజ సంఘ సేవ సమితి ఆధ్వర్యంలో నూతన చలివేంద్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి మున్సిపల్ కమిషనర్ వాకములు నరసింహారెడ్డి గారు బద్వేల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ యాదవ్ గారు బలిజ సంఘం అధ్యక్షుడు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య కార్యదర్శి కొంకుల వెంకటరమణ ఉపాధ్యక్షులు కొర్రపాటి సురేంద్ర పెరుగు వెంకటన్న బలిజ సంఘం మాజీ అధ్యక్షులు డివి వెంకటేశ్వర్లు టిడిపి సీనియర్ నాయకులు సింగసాని బుజ్జ జనసేన నాయకులు మురళి రాయల్ చిన్ని సుబ్బారావు దగ్ధం నాగార్జున తోట రాము ప్రశాంత్ మొదలైన వారు పాల్గొన్నారు

# వైవియూ దూర విద్యా పీజీ ఫలితాలు విడుదల

పెండ్లిమర్రి మేజర్ న్యూస్ యోగి వేమన విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ పీజీ మొదటి,రెండవ సెమిస్టర్ల ఫలితాలను సీడీవోఈ డైరెక్టర్ ప్రొఫెసర్ కె. కృష్ణారెడ్డి సీడీవోఈ డిప్యూటీ డైరెక్టర్ డా. ఎం. శ్రీధర్ బాబుతో కలసి బుధవారం సాయంత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆచార్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ 1, 2వ సెమిస్టర్ పరీక్షలు ఫిబ్రవరి 08 నుంచి 13వ తేదీ వరకు నిర్వహించమన్నారు. ఫస్ట్ సెమిస్టర్ ఆర్థికశాస్త్రం, ఇంగ్లీష్ , చరిత్ర, మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం, రాజకీయ శాస్త్రం, మనస్తత్వశాస్త్రం వాణిజ్య శాస్త్రం కోర్సులలో వందశాతం ఉత్తీర్ణత లభించిందన్నారు. ప్రత్యేక తెలుగులో 80 శాతం మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. 2వ సెమిస్టర్‌లో ఆర్థికశాస్త్రం 93 శాతం ఇంగ్లీష్ 88, చరిత్ర 100, మాస్ కమ్యూనికేషన్, అండ్ జర్న లిజం 88, రాజకీయ శాస్త్రం 79 మనస్తత్వశాస్త్రం 96, వాణిజ్య శాస్త్రం 75, ప్రత్యేక తెలుగులో 93 శాతం ఫలితాలు వచ్చాయన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన అధ్యయన కేంద్రాల నిర్వహకులను, విద్యార్థులను అభినందించారు. సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ (సీడీఓఈ)ని ద్వారా ఆర్ట్స్, హ్యుమానిటీస్, కామర్స్లో వైవీ యూ పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులను అందిస్తున్నామన్నారు. పరీక్షల ఫలితాలను త్వరితగతిన విడుదల చేయడంలో కృషిచేసిన సీడీవోఇ బృందం



వేగవంతమైన చర్యను ఆయన ప్రశంసించారు. విద్యార్థులు ఏకకాలంలో రెండు కోర్సులను అభ్యసించవచ్చన్నారు. ఒకటి ఫిజికల్ మోడ్లో మరొకటి ఆన్లైన్ విధానంలో చదవవచ్చన్నారు. ఇలా పొందిన డిగ్రీలు తదుపరి విద్య, ఉపాధి అవకాశాల కోసం సమాన విలువను కలిగి ఉంటాయని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. ఓపెన్ డిస్టెన్స్ లెర్నింగ్ అలానే ఆన్లైన్ లెర్నింగ్ విధానం విద్యార్థులకు ప్రయోజనకర మన్నారు. ఈ కార్యక్రమంలో సీడీవోఈ డిప్యూటీ డైరెక్టర్ డా. ఎం. శ్రీధర్ బాబు, సిబ్బంది, టి. చంద్ర శేఖర్ రెడ్డి, కె. రాజ శేఖర్, ఎస్.జబీవుల్లా, జి. కనకరత్నమ్మ పాల్గొన్నారు.

## 7న తిరుపతి స్పీడీసీఎల్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలి

### యుఈసిడబ్ల్యూయు, సిఐటియు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ స్టేట్ కమిటీ పిలుపుమేరకు బుధవారం పోరుమామిళ్ళ డిప్యూటీ ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ ఆఫీస్ వద్ద తిరుపతి లో జరుగు ధర్నాను విజయవంతం చేయాలని కరపత్రాలు విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా యుఈసిడబ్ల్యూయు, సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు మాట్లాడుతూ ట్రాన్స్కో డిస్కం జెన్కోలో పనిచేస్తున్నటువంటి 23,500 మంది విద్యుత్ కార్మికులకు 2022 పిఆర్సి అరియర్స్ ఇంతవరకు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా ఉన్నారు. ఈ ప్రభుత్వమైనా గత ప్రభుత్వం చేసిన ఒప్పందాన్ని అమలు చేయాలని కార్మికులు కోరుకుం టున్నారు. అలాగే కొత్త ఆపరేటర్లందరికి 2019 నుండి 2024 వరకు చేరిన ప్రతి ఒక్కరికి పాత ఆపరేటర్‌తో సమానంగా జీతాలు ఇవ్వాలి. ఫీల్డ్ అసిస్టెంట్లుగా ఉన్న ఐటిఐ విద్యార్హత ఉన్న వాచ్మెన్ అందరికీ స్కిల్ చేసి స్కిల్ వేతనం వేతనం అమలు చేయాలని, ప్రతి సబ్‌స్టేషన్‌లో నైట్ వాచ్మెన్ నియమించాలని నియమించాలన్నారు. ఏప్రిల్ 7వ తేదీన తిరుపతిలో జరిగే ఎస్పీడీసీఎల్ ధర్నాను జిల్లాలోని విద్యుత్ కార్మికులందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు ఇచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు.భైరవ ప్రసాద్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మైదుకూరు డివిజన్ కార్యదర్శి కొండయ్య, జిల్లా నాయకులు నౌషాద్ నబీ, సబ్ డివిజన్ నాయకులు గిరి బ్రహ్మం, ఈఆర్ ఓ బాలాజీ, ఖాజా, గోపి రంగస్వామి, ఆదిలక్ష్మి, సలోమి, జయరాం పాల్గొన్నారు.



## ఉచిత కోచింగ్ అడ్మిషన్ లు ప్రారంభం

పులివెందుల మేజర్ న్యూస్ స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం చే గత 16 సంవత్సరాలు గా పాలీసెట్, ఏపీ ఆర్ జేసీ ప్రవేశ పరీక్షల కొరకు నిర్వహిస్తున్న ఉచిత కోచింగ్ అడ్మిషన్ లు బుధవారం రవణప్ప సత్రం పాఠశాలలో ప్రారంభమయ్యాయి అని ఈ అవకాశాన్ని 10 వ తరగతి పరీక్షలు రాసిన గ్రామీణ,పట్టణ ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సుబ్బారెడ్డి, క్రిష్ణారెడ్డి, అమర్ నాథ్ రెడ్డి,విజయానందన్ రెడ్డి,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు కోరారు. ఈ కార్యక్రమం లో నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్, గంగా వరప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## కరువు మండలాలపై కూటమి ప్రభుత్వం పునః పరిశీలన జరపాలి

### డిసిసి అధ్యక్షురాలు ఎండి విజయజ్యోతి



కడప మేజర్ న్యూస్ చక్రాయపేట, వేముల, కమలాపురం, తదితర మండలాల్లో కరువు పరిస్థితులు ఉన్న వాటిని ప్రకటించలేదు ఇప్పటికే రవిలో సాగు చేసిన మినుము తదితర పంటలు బాగా దెబ్బతిన్నాయి గత ప్రభుత్వంలో ఖరీఫ్ కింద జిల్లాలో ఒక మండలానికి కూడా కరువు కింద ప్రకటించలేదు నిబంధనలు కాకుండా వాస్తవాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని రైతుల కోరుతున్నారని విజయ జ్యోతి తెలిపారు.

**వక్ఫ్ బిల్లుకు కూటమి ప్రభుత్వం మద్దతు ఉపసంహరించుకోవాలి**

బుధవారం పార్లమెంటులో వక్ఫ్ సవరణ బిల్లును ప్రవేశ పెడుతున్న మోడీ ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా వున్నచంద్ర బాబు, పవన్‌కళ్యాణ్ మద్దతు ఉపసంహరించుకోవాలని, మద్దతు ఇవ్వడం అంటే ముస్లింలకు తీవ్ర ద్రోహం చేయడమే. ముస్లింల ఆస్తులను రక్షిస్తామని సీఎం చంద్రబాబు ఇటీవల హామీ ఇచ్చారు ఆ మాటను నిలబెట్టుకోవాలంటే పార్లమెంటులో వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకించాలి. పి-4 పేరుతో నారా చంద్రబాబు నాయుడు కొత్త నాటకాన్ని ప్రారంభించారు.

ఎన్నికల ముందు సంపద సృష్టి, సూపర్ సిక్స్ అన్నారు. ఇప్పుడు ప్రభుత్వం సంపద సృష్టించదు..ఇప్పటికే సంపాదించిన వాళ్లు పేదవాళ్లకు పంచాలి అంటున్నారు. పేదరిక నిర్మూలన చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. పేదరికం నిర్మూలన కావాలంటే విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాలి.

**పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి - ప్రమాదమా? హత్యా? కేసును సిబిఐకి అప్పగించాలి**

పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి ప్రమాదమా లేక హత్యా అనే విషయంపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం కూటమి ప్రభుత్వంపై ఉంది. ఈ ఘటనకు సంబంధించి అనేక వదంతులు ప్రచారంలోకి వస్తున్నాయి. నిగూఢ అంశాలను వెలికి తీయడానికి అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి కేసును సిబిఐకి అప్పగించాలని విజయ జ్యోతి డిమాండ్ చేశారు.

## లిటిల్ ఫ్లవర్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి : డివైఎఫ్ఐ




బద్వేల్ మేజర్ న్యూస్ కడప జిల్లాలోని బద్వేల్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ ప్రైవేట్ స్కూలు గుర్తింపు రద్దు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం.చిన్ని వీరనాల శివకుమార్ తెలిపారు బుధవారం నాడు స్థానిక డీఈఓ కార్యాలయంలో పరిపాలన అధికారి మునీర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేలు పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తుందన్నారు. పాఠశాలలో క్వాలిఫైడ్ టీచర్లతో కాకుండా అన్ క్వాలిఫైడ్ టీచర్లతో విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారన్నారు. నిబంధన విరుద్ధంగా అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. ఫీజులు వసూలు చేస్తూ కనీస మౌలిక సదుపాయాలను విద్యార్థులకు కల్పించడం లేదన్నారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులు పాఠశాల లేకపోవడంతో మూడు రోజుల క్రితం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు అన్వర్ విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సంఘటన అందరికీ తెలిసిందే అన్నారు. పాఠశాలలో క్రమశిక్షణ కలిగిన వాళ్ళని ఏర్పాటు చేసుకోకుండా పాఠశాల పర్యవేక్షణ చేయకుండా కేవలం ఫీజులకు మాత్రమే పెట్టుకొని విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వహించడజరుగుతుందన్నారు. కావున ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నటువంటి లిటిల్ ఫ్లవర్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకొని స్కూలు గుర్తింపుని తక్షణమే రద్దు చేయాలని డివైఎఫ్ఐగా డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా ఆందోళనకుపిలుపునిస్తామన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర కార్యదర్శి విజయ్, నగర సహాయ కార్యదర్శి శ్రీకాంత్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజం



పులివెందుల మేజర్ న్యూస్ ప్రతి ఉద్యోగి పదవి విరమణ సహజమని విధి నిర్వహణలో చేసిన మంచి పనులు చిరస్థాయిగా నిలుస్తాయని వైయస్సార్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు పేర్కొన్నారు ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం పులివెందుల టౌన్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో డ్రాయింగ్ టీచర్ శ్రీ వేణుగోపాల్ రావ్ పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొని వేణుగోపాల్ రావ్‌ని దుస్సాలువ, పూలమాలతో సన్మానించిన వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు వెంకట్ నాథ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, శివ మల్లేశ్వర రెడ్డి, రామకృష్ణ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, సతీష్, విశ్వనాథ్ రెడ్డి,శిరీష, చందన, జ్యోతి, నాగమల్లీశ్వరి, నీరజ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల కేంద్రంలో ఆటీజండే వేడుకలు




జమ్మలమడుగు మేజర్ న్యూస్: జమ్మలమడుగు మండలపరిధి లోని గూడెంచెరువు గ్రామంలో రాజీవ్ నగర్ కాలనీ నందు ఉన్న జ్యోతి మనో వికాసం కేంద్రంలో ఆంటీజం డే సందర్బంగా బుధవారం ఉదయం మానసిక వికలాంగులతో కలిసి ఆంటీజం డే వేడుకలు నిర్వహించినట్లు బిషప్ సంతోష్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిషప్ సంతోష్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆంటిజం డే సందర్భంగా వికలాంగులకు మరియు పేద, అనాధ పిల్లలకు ఆంగ్లికన్ ఎపిస్కోపల్ చర్చి డయాసిస్ అఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో పలకలు, స్వీట్స్ పంపిణి చేసారన్నారు. మా సంస్థ తరుపున అనేక పేద పిల్లలకు సహాయం చేయటం మా సంస్థ ఉద్దేశమన్నారు. ఆంటీజం డే ఇటువంటి పిల్లలు మధ్య జరుపుకోటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం జ్యోతి మనో వికాస కేంద్రం నిర్వాహకులు పాల్ సుధాకర్, చంద్ర మోహన్ లను అభినదించారు. మానసిక వికలాంగులకు, పేదలకు అనాధలకు సేవ చేయటం దేవునికి సేవ చేసినట్లే అన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి మనోవికాస కేంద్రం నిర్వాహకులు పాల్ సుధాకర్ ఆంగ్లికన్ ఎపిస్కోపల్ చర్చి దయాసిస్ సెక్రటరీ రాజు (దన్నవాడ రాజు)పాల్గొన్నారు.

## చిల్లర దొంగతనాలకు పాల్పడుతున్న గుర్తు తెలియని వ్యక్తులు



వేంపల్లె, మేజర్ న్యూస్ : చిల్లర దొంగతనాలకు గుర్తు తెలియని వ్యక్తులు పాల్పడుతున్నారు. మంగళవారం రాత్రి వేంపల్లె లోని మైయిన్ బజార్‌లో ఉన్న అమ్మవారి శాల అంగ న్వాడీ కేంద్రానికి ఉన్న తాళాలు తీసి అంగన్వాడీ కేంద్రంలో ఉన్న 35 ప్యాకెట్లు కంది పప్పు, నాలుగు బాక్సులు (40 లీటర్ల) పాల ప్యాకెట్లును దొంగిలించినట్లు అంగన్వాడీ కార్యకర్త తెలిపారు. జిల్లా పరిషత్ బాలుర పాఠశాల సమీపంలో ఉన్న ఇందు టావెల్స్ కార్యాలయానికి ఉన్న బీగాలు పగుల కొట్టి రూ 45 వేలు నగదుతో పాటు మూడు పాత సెల్ ఫోన్లు చోరికి గురి అయినట్లు బాధితుడు సురేష్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రం ఉన్న ప్రాంతంలో సాయంత్రం పూట ఎక్కువ మంది ఆకతాయిలు ఉంటారని వారి పనే అయి ఉంటుందని అంగన్వాడీ కార్యకర్త అనుమానం వ్యక్తం చేశారు. చంటి పిల్లలు, గర్భిణులు తినే పౌష్టికాహారాన్ని కూడ గుర్తు తెలియని వ్యక్తులు వదల డం లేదు. రెండు రోజులు క్రితం పులివెందుల బైపాస్ రోడ్డులో కూడ చిన్న చిన్న దుకాణాల్లో చోరీలు జరిగినట్లు సమాచారం. బాధితులు పోలీసులకు పిర్యాదు చేశారు.

## బండలాగుడు పోటీలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి



మైలవరం మేజర్ న్యూస్:మండల పరిధిలోని వద్దిరాల సుంకులమ్మ తిరుణాల సందర్భంగా ఏర్పాటుచేసిన న్యూ కేటగిరి బండలాగుడు పోటీలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ చదిపిరాళ్ళ నారాయణరెడ్డి. ఉత్కంఠ బరితంగా ఎడ్ల పోటీలు జరుగుతున్నాయి. ఎడ్ల పోటీలను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి చూడటానికి వచ్చారు. దూర ప్రాంతాల నుండి కూడా వేలాదిమంది వచ్చారు. వచ్చిన వారికి ఆలయ కమిటీ మరియు దాతలు ఆర్థిక సౌజన్యంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ పోటీల నిర్వహణ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తలమంచిపట్నం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వారి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుంకులమ్మ దేవాదాయ శాఖ అధికారులు,అడ్వకేట్ సూర్యాపెద్దిరాజు, మాజీ ఎంపీటీసీ గొల్లపల్లె నరసింహులు యాదవ్ (మాజీ డీలర్), అల్లంరాజు గంగాధర్ యాదవ్, ధ న్నవాడ గోవిందు, సింగనపల్లి నీలకంఠారెడ్డి, సింగనపల్లి ఉపేంద్ర నాథ్ రెడ్డి, షట్కారి గురవయ్య, ధ న్నవాడ పాపిరెడ్డి, వెంపలాకు బాలరాజు యాదవ్, లక్ష్మీనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి.. పేదలకు పెన్నిధి : బీటెక్ రవి



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం పులివెందుల తెలుగుదేశం కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందచేశారు. ఈసందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులును కూటమి ప్రభుత్వం అందిస్తుంది. ఈ నేపథ్యంలో పులివెందుల నియోజకవర్గానికి 37 మంది లబ్ధిదారులకు 11,73,566 రూపాయిల చెక్కులను బీటెక్ రవి చేతుల మీదుగా అందజేశారు. చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన బిటెక్ రవి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## శ్రీవిద్యాధరి చిన్నారులను అభినందించిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి



పులివెందుల మేజర్ న్యూస్ శ్రీ విద్యాధరి పాఠశాలలో చదువుతున్న శాంకరి అనే అమ్మాయి గ్వాలియర్‌లో జరిగిన జాతీయ స్థాయి హాకీ పోటీల్లో విన్నర్స్ గా నిలిచిన జట్టులో ఉండటాన్ని మంత్రి అభినందించారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కుమార స్వామి స్కేటింగులో జాతీయస్థాయిలో ద్వితీయ స్థానాన్ని, చరిత హాకీ విభాగంలో అనకాపల్లిలో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానాన్ని సాధించిన జట్టులో ఉండగా,దీపిక అనే ఐదవ తరగతి చదువుతున్న చిన్నారి తిరుపతిలో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో మొదటి స్థానాన్ని సాధించడం, ధన్విత అనే నాలుగో తరగతి చదువు తున్న చిన్నారి స్కేటింగ్ విభాగంలో జాతీయస్థాయిలో కోయంబత్తూర్ లో ద్వితీయ స్థానాన్ని సాధించడం, అలాగే సుమిత్ర అనే మూడవ తరగతి చిన్నారి కరాటే లో జాతీయస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించింది. పాఠశాల సీఈఓ భాను ప్రకాష్‌తో పాటు చిన్నారులందరినీ వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు సత్య కుమార్ అభినందించారు. చిన్నారులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు.



## ప్రమాణ స్వీకారం చేసిన కొణిదెల నాగబాబుకు శుభాకాంక్షలు


### జనసేన పార్టీ పులివెందుల సమన్వయకర్త డాక్టర్ హరీష్

వేంపల్లె, మేజర్ న్యూస్: జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు శాసనమండలి సభ్యునిగా శాసన మండలి ఛైర్మెన్ శ్రీ మొషేన్ రాజు సమక్షంలో ప్రమాణం చేసి భాద్యత లు చేపట్టడం చాల ఆనంద దాయకం అని జనసేన పులివెందుల సమన్వయ కర్త డాక్టర్. హరీష్ తెలిపారు. ఇన్ని రోజులు పార్టీ ప్రధాన కార్యదర్శి గా జనసేన పార్టీకి ఎంతో గొప్పగా సేవలు అందించారు. ప్రజలకు శాసన మండలి సభ్యునిగా సేవలను విస్తృతం చేస్తారని, నాగబాబు చాల దయాహృదయుడు అని, కార్యకర్తలకు అన్యాయం జరిగితే సహించే వ్యక్తిత్వం కాదని, అలాంటిది ఇప్పుడు ప్రజలకు ఇంకాచేరువై సేవలు అందిస్తారని హరీష్ తెలిపారు.



## నూతన గృహప్రవేశంలో ఎమ్మెల్సీ దంపతులు

పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోని అయ్యప్ప స్వామి భక్త బృందం గురు స్వామి వెంకట్రామిరెడ్డి నూతన గృహప్రవేశం ఆహ్వానం మేరకు బుధవారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, సతీమణి ఉమాదేవిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహంలో నిర్వహించిన పూజ కార్యక్రమంలో పాల్గొని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.



## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దర్శించుకున్న జడ్పీ చైర్మన్

బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం లోని భూత భవిష్యత్తు వర్తమాన కాలజ్ఞానం రాసిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ని బుధవారం జిల్లా జడ్పీ చైర్మన్ రామ గోవిందరెడ్డి, ఎంపీపీ ల రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీరనారాయణ రెడ్డి దర్శించుకున్నారు. వీరికి మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య చారి ఆలయ మర్యాదలతో ప్రత్యేక స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం జగన్మాత శ్రీ ఈశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకున్నారు వీరికి ఈశ్వరిదేవి మఠం యాజ మాన్యం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. బ్రహ్మంగారిమఠం మండల వాసి జిల్లా జడ్పీ చైర్మన్ బాధ్యతలు చేపట్టి తొలిసారిగా బ్రహ్మంగారి మఠంనికి రావడంతో మండల వైఎస్ఆర్సిపి నాయకులు యాలటూరు శివా రెడ్డి, మాజీ ఎంపీటీసీ పసుపులేటి రామయ్య, సర్పంచ్ ఓబులరెడ్డి, దీప్తి స్కూల్ కరస్పాండెంట్ రమణారెడ్డి, బద్దెల శ్యాంసుందర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శంకర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ సుబ్బారెడ్డి, పసుపులేటి వెంకటేష్, యత్తపు సుబ్బారెడ్డి, నాగార్జుననాయుడు, మల్లికార్జున రెడ్డి (సద్దాం) వారిని శాలువాతో సన్మానించారు.

## ధర్మవరం, ప్రొద్దుటూరు అభివృద్ధికి కృషి చేస్తా : మంత్రి

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ధర్మవరం, ప్రొద్దుటూరు అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. బుధవారం మండలంలోని కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని కానపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన కె3 గ్రామ సచివాలయ భవనం, విలేజ్ హెల్త్ క్లినిక్, రైతు సేవా కేంద్రాన్ని ఆయన స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, ప్రభుత్వ విప్ చదిపిరాళ్ళ ఆదినారాయణ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ తాను ప్రాతినిధ్యం వహించే ధర్మవరం తో పాటు, పుట్టిన ఊరు ప్రొద్దుటూరు కు స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డితో కలిసి అభివృద్ధి చేస్తానని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పారిశ్రామికీకరణ, రోడ్ల నిర్మాణం ద్వారా సంపద సృష్టి జరుగుతుందని వివరించారు. మడూరు కాలువ అభివృద్ధికి కృషి చేస్తానని, అమృత్ పథకం ద్వారా సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ కు సూచించారు. గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి, స్మశాన ప్రహరీ నిర్మాణం కోసం వచ్చిన నిధులు దారిమళ్లించారని విమర్శించారు. తాను జీవితంలో తొలి సారి చూసిన గ్రామం చెంచు పల్లి అని, ఆ గ్రామానికి వెళ్లే దారిలో వున్న ఈ కానపల్లె గ్రామంలో ప్రస్తుత సర్పంచి శివచంద్రారెడ్డి తనకు సుపరిచితులన్నారు. మంచి సంపన్న పంచాయతీ అయిన కొత్తపల్లి పంచాయతీ ని తాను దత్తత తీసుకోవాలని సర్పంచి సూచనను ఆలోచిస్తానని వివరించారు. ఆర్ బి కె లు కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థలే అని, ఈ సంస్థల అధికారులతో రైతుల అవసరాలను తెలుసుకొని అందించే ప్రయత్నం కేంద్ర అధికారులు చేయగా దానిని మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రక్క దారి పట్టించారని విమర్శించారు. స్టీల్ ప్లాంట్ కు నాలుగు సార్లు శంఖుస్థాపన చేయడం హాస్యాస్పదమన్నారు. ప్రస్తుతం ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సారధ్యంలో రాష్ట్ర అభివృద్ధి జరుగుతోందని వి హెచ్ సి, పి హాచ్‌సిల నిర్మాణం, వీటి ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు కూడా చేయనున్నారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈ గ్రామ సచివాలయాలు, రైతు సేవా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ ఎంతో ప్రయోజనకరమని వివరించారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి మాట్లాడుతూ చక్కని ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ ప్రభుత్వ కార్యాలయాలు రావడం ఆనందకరమన్నారు. మంత్రి సత్యకుమార్ చేతుల మీదుగా ఈ భవనాలు ప్రారంభం శుభపరిణామమన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి వుందని, గ్రామాల్లో రోడ్డు వేయడం వలన రైతాంగానికి, పిల్లల విద్యకు ప్రయోజనకరమని వివరించారు. కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పి 4 పథకం ద్వారా ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెంది, ఇతరుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సాయి శ్రీ, తహసీల్దార్ గంగయ్య, బిజెపి జిల్లా నాయకులు వంగల శశిభూషణ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.